ప్రజాశక్తి

గురువారం 4 మే 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

'ఉక్కు' ఉద్యమం

- అరెస్టులు, గృహ నిర్బంధాలు
- విశాఖ స్టీల్ ఉద్యమంపై పోలీసుల దమనకాండ
- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో పలుచోట్ల రాస్తారోకోలు

విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోరుతూ బుధవారం 'ఉక్కు' ఉద్యమం సాగింది. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో పలుచోట్ల రాస్తారోకోలు, నిరసనలు చేపట్టారు. మరికొన్నిచోట్ల రాస్తారోకోలను పోలీసులు భగ్నం చేశారు. విజయవాడ, గన్నవరం, ఇబ్రహీంపట్నం, జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, మచిలీపట్నం, హనుమాన్‌జంక్షన్, గుడివాడ, ఉయ్యూరు తదితర ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పలుచోట్ల అఖిలపక్ష రైతు సంఘాలు, సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేశారు. పలువురు నేతలను గృహ నిర్బంధంలో ఉంచారు. మరికొందరికి నోటీసులు ఇచ్చారు. విజయవాడలో రాస్తారోకో నిర్వహించేందుకు పశువుల ఆస్పత్రి వద్ద నుండి జాతీయ రహదారి వద్దకు వెళుతున్న నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. తోపులాటలు, పెనుగులాటలు చోటుచేసుకున్నాయి. అనంతరం నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. ఈ క్రమంలో పోలీసు వాహనంలో విశక్షణారహితంగా ఎత్తిపడేయడంతో ఎస్‌ఎఫ్‌ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు సోమేశ్వరరావు మోచేతికి ఇనుప రాడ్ గీసుకుపోయి రక్తస్రావం అయ్యింది. వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించారు. నిరసనకారుల అరెస్టుతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత ఏర్పడింది. సుమారు 35 మందిని అరెస్టు చేసిన అనంతరం వారిని బలవంతంగా భవానీపురం పోలీసుస్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ నేతలు స్టేషన్లోనూ నేతలు ఆందోళన నిర్వహించారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెడుతున్న మోడీ డౌన్ డౌన్, విశాఖ ప్రయివేటీకరణ విషయంలో సిఎం జగన్ ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నారని నేతలు చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది.

(ఉక్కు ఉద్యమ వార్తలు లోపలి పేజీల్లో)

విజయవాడ పశువుల ఆస్పత్రి వద్ద నేతలను అరెస్టు చేస్తున్న పోలీసులు, హనుమాన్‌జంక్షన్లో రాస్తారోకో చేస్తున్న నేతలు (మధ్యలో)

ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలపై

గందరగోళం

ప్రభుత్వ తాజా నిర్ణయంతో అసంతృప్తి
డిప్యూటేషన్లు, తాత్కాలిక ఉద్యోగోన్నతులు రద్దు

ప్రజాశక్తి - కష్ణాప్రతినిధి

ప్రభుత్వం విద్యాశాఖలో తీసుకొస్తున్న సంస్కరణలు ఉపాధ్యాయులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులను గందరగోళానికి గురిచేస్తున్నాయి. పాఠశాలల విలీనం నేపథ్యంలో ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు, బదిలీలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాజాగా వెనక్కి తీసుకోవడం పట్ల ఉపాధ్యాయ వర్గాల్లో అసంతప్తి వ్యక్తమవుతోంది. ఎంతో కాలం నుంచి ప్రమోషన్ల కోసం ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు. వివిధ పాఠశాలల్లో సబ్జెక్ట్ ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉండటంతో వాటిని తాత్కాలికగా భర్తీ చేయాలని ప్రభుత్వ నిర్ణయించింది. ఆ మేరకు జనవరిలో సీనియర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు రూ.2500 అలవెన్సు ఇచ్చి స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ కల్పించారు. ఖాళీగా ఉన్న పాఠశాలలకుగాను ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఇచ్చారు. తాజాగా తాత్కాలిక ప్రమోషన్లను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఉమ్మడి కష్ణాజిల్లాలో 171 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల ప్రమోషన్ల ప్రభుత్వం రద్దు చేసింది. ప్రమోషన్లకు ముందు ఏ పాఠశాలలో పని చేశారో అక్కడే కొనసాగాలని ఆదేశాలిచ్చింది. దీంతోపాటు ఉమ్మడి జిల్లాలోని 647 ప్రాథమిక పాఠశాలలకు చెందిన 3, 4, 5 తరగతుల విద్యార్థులను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. దీంతో పాఠశాలల విలీనం కారణంగా ఆయా పాఠశాలల్లో మిగులు ఉపాధ్యాయులను పని సర్దుబాటు పేరుతో విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలలకు పంపారు. విద్యార్థులు ఉండి సరిపడా ఉపాధ్యాయులు లేరని చెప్పి ఉమ్మడి కష్ణాజిల్లావ్యాప్తంగా గడిచిన విద్యా సంవత్సరంలో 400 మందికిపైగా ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై ఆయా ప్రాంతాలకు సర్దుబాటు చేశారు. ఇలా డిపూటేషన్‌పై వెళ్లేటప్పుడు రెగ్యులర్ బదిలీలు నిర్వహించే వరకు మీరు ఎక్కడికైతే డిప్యూటేషన్‌పై వెళ్లారో అదే పాఠశాలలో కొనసాగిస్తామని చెప్పటంతో చాలా మంది ఉత్సాహంగా వెళ్లారు. తీరా ఇప్పుడు వారిని విద్యా సంవత్సరం ముగిసే చివరి రోజునే అక్కడ రిలీవ్ చేసి మాత పాఠశాలకు వెళ్లాలని సూచించడంతో ఆందోళన చెందుతున్నారు. సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమైన (మిగతా 6లో)

గ్లోబల్ డ్రోన్ హబ్‌గా భారత్

- డ్రోన్ పరిశోధన, అభివద్ధి కేంద్రం
- ప్రారంభోత్సవంలో గవర్నర్ ఆకాంక్ష

ప్రజాశక్తి - పెనమలూరు : భారతదేశం 2023 నాటికి గ్లోబల్ డ్రోన్ హబ్‌గా అవతరిస్తుందని రాష్ట్ర గవర్నరు ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం గంగూరులోని దనేకుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో డ్రోన్ పరిశోధన, అభివద్ధి కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రోన్స్ టెక్నాలజీ గురించి డ్రోనిక్స్ ఇంజనీరింగ్ ఇజ్రాయిల్ ప్రతినిధులు గవర్నర్‌కు వివరించారు. డ్రోన్లలో గల వివిధ భాగాలైన ఫ్లైట్ కంట్రోల్, గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం, సెన్సార్లు, కెమెరాస్, వైర్లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థ, బ్యాటరీ, ప్రొపల్షన్ సిస్టం, పేలోడ్ డెలివరీ సిస్టం పనితనం గురించి వివరించారు. ప్రస్తుతం ఏరోస్పేస్ ఇంజనీరింగ్, రోబోటిక్స్, రిమోట్ సెన్సింగ్, రెగ్యులేటరీ కంప్లయన్స్, ఆపరేషన్స్ మేనేజ్మెంట్లలో విరివిగా ఉపయోగిస్తారని తెలిపారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాలు తయారీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ తదితర రంగాల్లో దేశం అభివద్ధి సాధిస్తోందన్నారు. కొన్ని సాంకేతిక రంగాల్లో డ్రోణుల వినియోగం విస్తరిస్తోందన్నారు. 2030 నాటికి భారతదేశం గ్లోబల్ డ్రోన్ హబ్‌గా అభివద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్ డ్రోనిక్స్ ఇంజనీరింగ్ కంపెనీ, ధనేకుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ అవగాహనతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా (మిగతా 6లో)

డ్రోన్ల పరిజ్ఞానాన్ని పరిశీలిస్తున్న గవర్నర్ నజీర్

హార్బర్ నిర్మాణ దృశ్యం

అక్టోబర్‌కు ఫిషింగ్ హార్బర్ సిద్ధం

హార్బర్ ఇఇ మునిరెడ్డి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ అభివద్ధి పనులు దాదాపు పూర్తవుతాయని, ఈ ఏడాది అక్టోబర్‌నాటికి హార్బర్ సిద్ధమవుతుందని ఎపి మ్యారీ టైం పేజ్-1 ఫిషింగ్ హార్బర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.మునిరెడ్డి తెలిపారు. మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) చైర్మన్ బివికెడి.నాగలక్ష్మి భవానీ విఠల్‌తో కలిసి మచిలీపట్నం గిలకలదిండిలో రూ.348 కోట్లతో జరుగుతున్న ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మునిరెడ్డి మాట్లాడుతూ సముద్రపు మొగ నుండి 3 కిలోమీటర్ల ప్రధాన కాల్వ మార్గంలో 22 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికను డ్రెడ్జర్ల సాయంతో 70 శాతం తవ్వకం పూర్తచేసినట్లు వివరించారు. హార్బర్ పరిధిలో 28 ఎకరాలలో 23 భవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. దీనిలో ఆక్షన్ హాల్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, గేర్‌కటింగ్, రెస్టహౌస్, పోలీస్‌స్టేషన్, పెట్రోల్ బంక్, రోజుకి 3 వేల ఐస్ బ్లాకులను తయారు చేసే ఐస్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, క్యాంటీన్ తదితరాలకు వీలుగా భవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న డ్రెడ్జింగ్ పనులు 3.5 మీటర్ల లోతు, 10.50 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వడం జరుగుతోందన్నారు. సముద్ర మొగకు దక్షిణంవైపు గల కష్ణా నది సిల్ట్ మొగ (మిగతా 6లో)

మస్టర్ సమయాన్ని మార్చాలని వినతి

- పాత విధానాన్నే కొనసాగిస్తామని కమిషనర్ హామీ

ప్రజాశక్తి-విజయవాడ

మునిసిపల్ పారిశుధ్య కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మస్టర్ సమయాన్ని ఉదయం 5.30 గంటల నుంచి 5.45 వరకు కొనసాగించాలని మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి ప్రవీణ్ కోరారు. ఈ మేరకు బుధవారం నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మస్టర్ సమయాన్ని మార్చాలని కోరారు. ప్రస్తుతం ఉదయం 5.30 గంటలలోపే మస్టర్ ముగించుకొని పనిలో కార్మికులు ఉండాలని శానిటరీ ఇనిస్పెక్టర్లు సమావేశం నిర్వహించి ఇప్పటికే చెప్పడం జరిగిందన్నారు. దీని వల్ల ఆచరణలో కార్మికులు పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నగరంలోని సుదూరు ప్రాంతాల నుంచి కార్మికులు పని చేసే ప్రదేశాలకు తెల్లవారుజామునే చేరుకోవడానికి వాహనాలు సమయానికి అందుబాటులో లేక తీవ్ర కష్టాలు పడాల్సి వస్తోందన్నారు. అలాగే ప్రతి ఆదివారం ఫుల్ డే సెలవు ఇవ్వాలని, ప్రతి పండుగకు, ప్రతి జాతీయ సెలవుకు సెలవు ఇవ్వాలి వారు కోరారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ మస్టర్ సమయాన్ని పాత పద్ధతిలోనే ఉదయం 5.30 గంటల నుంచి 5:45 వరకు కొనసాగించేటట్లు అధికారులను ఆదేశిస్తానని, అలాగే కార్మికులకు టిఫిన్ టైం అరగంట కొనసాగిస్తామని హామీ నిచ్చినట్లు నాయకులు జ్యోతిబాస్, ప్రవీణ్ తెలిపారు.

ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న సిఐ శ్రీను, తదితరులు

ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ప్రజాశక్తి మేడే ప్రత్యేక సంచికను ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఇబ్రహీంపట్నం సిఐ పలెవెల శ్రీను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ మేడే ప్రాధాన్యతను వివరిస్తూ సమాజంలో కార్మిక కర్షకుల ప్రాధాన్యతను వివిధ రంగాల్లో వీరి కృషిని వివరిస్తూ ఆకర్షణీయంగా ప్రజాశక్తి మేడే ప్రత్యేక సంచికను తీసుకురావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ కొండపల్లి సిపిఎం నాయకులు బాడిశ వెంకటేశ్వరరావు సిఐటియు మండల ఉపాధ్యక్షులు కుంచెం రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రభుత్వ నర్సుల సమస్యలను పరిష్కరించాని వినతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రభుత్వ నర్సులకు సంబంధించి పలు సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ ప్రభుత్వ నర్సెస్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి.మంజులాదేవి వైద్య విదాన్ పరిషత్ రాష్ట్ర కమిషనర్ ఎస్.వెంకటేష్‌ను బుధవారం కలసి వినతిపత్రం అందచేశారు. అనంతరం మంజులాదేవి మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటుచేసిన పలుచోట్ల జిజిహెచ్‌లో నర్సులకు నాలుగు నెలలుగా జీతాలు లేవన్నారు. అలాగే పాత ఏపీవివిపిలలో పనిచేస్తున్న నర్సులకు రెండు నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉండిపోయాయని అన్నారు. ఈకార్యక్రమంలో హెడ్ నర్సెస్ రోజ్ కుమారి, అరుణ, స్టాఫ్ నర్సు సుమన, రమణ, స్వర్ణలత, సుధారాణి, నాగమల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

కమ్మవారిపాలెంలో మేడే వేడుకలు

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ మండలం కమ్మవారిపాలెం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమ్మవారిపాలెం గ్రామ సిపిఎం నాయకులు కటార్పు రాయప్ప అరుణ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు మాట్లాడుతూ కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం రద్దుచేసి 12 గంటలు పని చేయించడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లుగా మారుస్తూ చట్టాలు తీసుకురావడం వల్ల కార్మికులపై మోయలేని పని వారం పడుతుంద న్నారు. అసంఘటితరంగ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సుబ్బారావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ నాయకులు ఏవీ నారాయణ పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-వన్‌టౌన్ : 51 డివిజన్లో సుమారు 16లక్షల రూపాయల తో కుమ్మరి వీధి ఐదవ సందు సిసి రోడ్డు నిర్మాణం, గణపతిరావు రోడ్ కాలువలపై కల్వర్టు ఎత్తు పెంచే పనులకు కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ స్థానికులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాత శివాలయం మాజీ ధర్మకర్త పనుకు ఫణీంద్ర వైస్సార్సీపీ నాయకులు స్థానికులు, కాంట్రాక్టర్ బాలకష్ణ మరియు అధికారులు పాల్గొన్నారు.

మధిర క్రాస్ రోడ్ వద్ద ఆక్రమణలు తొలగించాలి

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలో మధిర రోడ్డు క్రాస్ వద్ద ఉన్న ఆక్రమణలు తొలగించాలని సిఐటియు ఆధ్వర్యంలో మధిర ఆటో స్టాండ్ కార్మికులు బుధవారం నందిగామ పురపాలక శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ జై రామ్‌కు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా గొల్లమూడి ,పల్లగిరి ఆటో స్టాండ్ రిజిస్టర్ చేయించుకొని 100 మంది పైగా ఆటో కార్మికులు జీవనం సాగిస్తున్నారని, అయితే కొంతమంది వ్యక్తులు బడ్డీ కొట్టు, హెూటల్ , చికెన్ సెంటర్ పెట్టి ఆటో ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నారన్నారు. అంతే కాకుండా మద్యం సేవించి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడుతున్నారని, కావున తక్షణమే మధిర రోడ్డు క్రాస్ వద్ద ఉన్న ఆక్రమణలు తొలగించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఆటో స్టాండ్ కార్మికులు బాబు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న ఆటో కార్మికులు

తడిసిన పంటలను కొనుగోలు చేయాలని ఆందోళన

ప్రజాశక్తి - విజయవాడరూరల్ : అకాల వర్షాలకు తడిసిన పైరు పంటలైన జొన్న, మొక్కజొన్న, ధాన్యం ను రైతు భరోసా కేంద్రం ద్వారా నేరుగా వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ఆందోళన చేపట్టారు. విజయవాడ రూరల్ లోని నున్న లో ఆర్ బి కె ఎదుట బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రైతులు అఖిలపక్షం గా ఏర్పడి ఈ ఆందోళన నిర్వహించారు. గత నాలుగు రోజులు గా కురిసిన వర్షాలకు విజయవాడ రూరల్ మండలం నున్న, పాతపాడు, పి. నైనవరం, అంబాపురం, కొత్తూరు తాడేపల్లి గ్రామాల్లో ధాన్యం, జొన్న, మొక్కజొన్న ముద్దవడంతో పాటు మొలకలు వచ్చాయని రైతులు ఆవేదనవ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు కలకోటి శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మాదు శివరాం ప్రసాద్,గుంటక సుబ్బారెడ్డి,గంపా శ్రీనివాస్ యాదవ్, బొకినాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో మౌలిక వసతులు కరువు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజక ర్గంలోని జగనన్న కాలనీలలో మౌలిక వసతులు పూర్తిగా కరువయ్యాయని టిడిపి నాయకులు విమర్శించారు. బుధవారం అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని పాత ఎడ్ల లంకెళ్ళి రహదారి పక్కన ఉన్న జగనన్న లేఅవుట్ కాలనీని టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీలు సెంటు భూములు నిరుపేద వాడికి పక్కా ఇల్లు కట్టించి ఇస్తానని ఎక్కడో కరకట క్రింద స్థలాలు ఎంపిక చేసి పేదలను మభ్యపెట్టారన్నారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు బచ్చు రఘునాథ్ మాచవరపు ఆదినారాయణ మెరుగు సోమిరెడ్డి విశ్వనాధుని మురళి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాలతో జగనాసుర రక్త చరిత్ర, నరకాసురుడు జగన్మోహన్ రెడ్డి పది తలకాయల ఫోటోలు అవనిగడ్డ ప్రధాన రాజీవ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలియజేసి చిత్రపటాలను చించివేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, మాచవరపు ఆదినారాయణ, బచ్చు రఘునాథ్, బర్మా శ్రీనివాసరావు, దున్న రాజేష్, యలవర్తి చిన్న, తండు గంగాధర్, మెరుగు సోమిరెడ్డి, కైతేపల్లి ప్రభుదాస్, ఏసుదాసు, గణపతి, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ముగిసిన సహస్ర చండీ యాగం

ప్రజాశక్తి-భావానీపురం : శ్రీ దేవీ కరుమారి అమ్మన్ సన్నిధిలో జరుగుతున్న సహస్ర చండీ యాగం బుధవారం పూర్ణాహుతి తో ముగిశాయి. ఈ కార్యక్రమంలో విశాఖ శారదా పీఠం పీఠాధిపతులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన చేతులు మీదుగా ఈ మహా కుంభాభిషేకం కార్యక్రమ క్రతువు ముగిసింది. ఏప్రిల్ 27 నుండి మే 3 తేదీ వరకు వారంరోజులుగా జరిగిన సహస్ర చండి యాగంలో శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ బందం 80 మంది ఋత్వికులు చేతులు మీదుగా ప్రత్యేకంగా నిర్మించిన రెండు యాగ శాలల్లో ఈ క్రతువుని పూర్తి చేశారు.

విద్యుత్ ఉద్యోగుల వేతనాలు తక్షణమే చెల్లించాలి

ప్రజాశక్తి - భవానీపురం : విద్యుత్ ఉద్యోగులకు ,పెన్షనర్లకు వేతనాలు,పెన్షన్లు వెంటనే చెల్లించాల్సిందిగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (యుఇఇయు), సిఐటియు అనుబంధం విజయవాడ సర్కిల్ రీజనల్ కార్యదర్శి జి కనకలింగేశ్వరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు రోజు రోజుకు సమస్యలు పెరుగుతున్నా యన్నారు. నష్టాల సాకుతో ప్రతినెలా 1వ తేదీన చెల్లించాల్సిన వేతనాలు ,పెన్షన్లు సకాలంలో చెల్లించక పోవటం, ప్రతినెలా జాప్యం చేయటం సమంజసం కాదన్నారు. ఈ కారణంగా ఉద్యోగులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇంటి అద్దెలు, పాలు తదితర నిత్యవసరాలుకు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఏప్రిల్ వేతనం చెల్లించాలని, ప్రతినెలా కూడా 1వ తేదీనే వేతనాలు,పెన్షన్లు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమండ్ చేశారు.

ఇబ్రహీంపట్నం నూతన ఎస్ఐగా విజయలక్ష్మి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం నూతన ఎస్ఐగా గండ్రాల విజయ లక్ష్మీ పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. గతంలో విజయవాడ2టౌన్ ఎస్ఐగా పనిచేశారు. గతం లో ఇబ్రహీం పట్నం లో పనిచేసిన ఎస్ఐగా పని చేసిన శ్రీను రెడ్డిగూడెం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టగా ఆయన స్థానంలో విజయలక్ష్మీ బుధవారం బాధ్యతలు చేపట్టారు.

పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : వేసవి సెలవలో కథలు, మహనీయుల జీవిత చరిత్రలు చదవాలని ఆంగ్ల భాషా ఉపాధ్యాయ సంఘ కన్వీనర్ ఎం. రాంప్రదీప్ విద్యార్థులకు సూచిం చారు. మండలంలోని గానుగపాడులో నిర్వ హించిన 'చదవడం మాకిష్టం 'కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మంచి పుస్తకాలు చదవడం ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. వివిధ దినపత్రి కల ను చదవటం, వాటిలోని ముఖ్యాంశా లను ఎప్పటికప్పుడు నమోదు చేసు కోవాలన్నారు. ఈకార్యక్రమంలో సచి వాలయ మహిళా సంరక్షణ అధికారి ణి డి.కృషకుమారి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ప్రజాశక్తి-గన్నవరం(ఉంగుటూరు) : ఉంగుటూరు మండలం పెద్దఅటుపల్లి లూర్దు నగర్ లో బుధవారం కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాల కారణంగా గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ పాడైపోయింది. గ్రామస్తులు వార్డు మెంబర్ పొనుగుమాటి ఉదయభాస్కర్ దష్టికి తీసుకెళ్లారు. భాస్కర్ ఈ సమస్యను సర్పంచ్ బాణావత్ నాని వద్దకు తీసుకెళ్లగా వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ కణావతి నాని బాబు విద్యుత్ సిబ్బందితో మాట్లాడి కొత్త ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు. లైన్మెన్ రాజశేఖర్ వారి సిబ్బందితో కలిసి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో సరోజినీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రానైట్ విరాళం

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం నాగేశ్వర రావుపేట పంచాయతీ పరిధిలో గల లక్ష్మీనారాయణపురంలోని కోదండ రామాలయానికి గ్రామస్తుల కోరిక మేరకు రాచకొండ పోలీస్ కమిషనర్, తుమ్మిడి నివాసివెలివెల సత్యనారాయణ వెయ్యి అడుగుల గ్రానైట్ను దేవాలయ నిర్మాణం కోసం విరాళంగా ఇచ్చారు. ఈ గ్రానైట్ సత్యనా రాయణ సోదరుడు బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చిన్నబాబు చేతుల మీదుగా దేవస్థానం కమిటీకి అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎనుములకొండ నాగేశ్వ రావుపేట సచివాలయ కన్వీనర్స్ ఎర్ర అబ్బాయి, మారుతి, బోల్ల ప్రసాదు, పెద్దతుమ్మిడి వైసీపీ కన్వీనర్ బొల్లా రాము, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న దృశ్యం

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో సింగంశెట్టి జయప్రద జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యుల సహకారంతో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు వైపిసి ప్రసాద్, జంగం మోహన్ రావు పుల్లేటి విజయ్ బాబు, పరంధామయ్య, నాగేశ్వ రరావు, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు.

వరి, మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని వినతి

ప్రజాశక్తి - గంపలగూడెం : తిరువూరు నియోజక వర్గంలో రైతులు పండించిన వరి, మొక్కజొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి కోరారు. బుధవారం ఈ మేరకు కలెక్టర్ ఢిల్లీ రావుకు వినతిపత్రం అందజేశారు. విజయవాడ తన కార్యాలయంలో కలిసి ఎమ్మెల్యే నియోజకవర్గ రైతుల పరిస్థితుల విషయమై కలెక్టర్ ఢిల్లీ రావుతో మాట్లాడారు. దీనితో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఢిల్లీ రావు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎంఎల్‌ఏ రక్షణనిధి

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కంచర్లపల్లి వెంకట సూర్యప్రకాశరావు సహకారంతో కష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మి టాకీస్ సెంటర్లో ఏర్పాటు చేసిన చలివేద్రం ను బుధవారం బందరు డిఎస్పీ మాసుం భాషా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ తరుపున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ వేసవిలో ప్రధాన కూడళ్లలో చలివెంద్రం ఏర్పాటు చేసిన సంఘ నాయకులను, సభ్యులను అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన

కార్యదర్శి కె వి గోపాలరావు, సి ఐ టి యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు పోలి నాయుడు, బందర్ ప్రైవేట్ ఎలెక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సెక్రెటరీ అల్తాఫ్, పెడ్డిబో యన కొండా, పెద్ది శ్రీను, తోట దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం నూతన భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో గల రామవరప్పాడు విశాల పరపతి సహకార సంఘం నూతన భవనాన్ని రూ.2 కోట్ల తో నిర్మించనున్నట్లు గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్.వల్లభనేని వంశీ మోహన్ తెలిపారు. రైతులకు అన్ని విధాలుగా ఉపయోగ పడేలా నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. బుధవారం కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తో కలిసి ఆయన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బ్యాంక్ అధ్యక్షుడు సాదం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ రహదారికి ఆనుకొని ఎంతో విలువైన భూమిని బ్యాంకుకు విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, మాజీ ఎఎంసి.

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ వంశీ, తదితరులు

చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు (కోట్లు),గన్నవరం మార్కెట్ యార్డు చైర్ పర్సన్ అంజనీకుమారి, ఎంపీపీ ప్రసన్న కుమారి,జడ్పిటీసీ సువర్ణరాజు, బ్యాంకు డైరెక్టర్లు వెంకటప్పయ్య, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రాస్తారోకో

- మాజీ మంత్రి దేవినేని ఉమా అరెస్టు

ప్రజాశక్తి-మైలవరం : తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు బుధవారం సాయంత్రం స్థానిక ఏఎంసీ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ఉమాను అరెస్టు చేసి స్టేషన్కు తరలించే ప్రయత్నంలో తెదేపా శ్రేణులు అడ్డుకున్నారు. కొంతసేపు పోలీసులకు తెదేపా శ్రేణులకు తోపులాట జరగడంతో ఉద్రిక్తత వాతావరణ చోటుచేసుకుంది. అనంతరం ఉమాను మైలవరం పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన

జాతీయ రహదారిపై నిరసన చేస్తున్న మాజీ మంత్రి

రంగు మారిన ప్రతి ధాన్యం గింజలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్సు లారీ ఢీకొని పలువురుకి గాయాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు గ్రామ సమీపంలో బుధవారం ఉదయం బస్సు, లారీ ఢీకొన్న ఘటనలో పలువురుకి గాయాలయ్యాయి. వివరాల ప్రకారం తెలంగాణకు చెందిన టిఎస్ఆర్టిసి బస్సు ముందు వెళ్తున్న లారీ ఒక్కసారిగా బ్రేక్ వేయటంతో బస్సు లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 20 మందికి గాయాలయ్యాయి. వీరిలో పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన క్షతగాత్రులను జగ్గయ్యపేట ప్రభుత్వ తరలించారు. అనంతరం తీవ్ర గాయాలైన జతగాత్రులను విజయవాడ తరలించారు. ఒక్కసారిగా బస్సు లారిని ఢీకొంటటంతో ప్రమాదంలో బస్ డ్రైవర్ క్యాబిన్ లో డ్రైవర్ విరుకోవటంతో పోలీసులు క్రేన్ సహాయంతో క్యాబిన్ నుండి డ్రైవర్ ను బయటకు తీసి హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వవిప్ ఉదయభాను క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించి వైద్యసేవలందించాలని కోరారు.

తిరువూరు 'బార్' నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ నూతన కా ర్యవర్గాన్ని న్యాయవాదులు బుధవా రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్య క్షులుగా సీనియర్ న్యాయవాది సంకు రాత్రి జనార్ధనరావు, ప్రధాన కార్యద ర్శిగా అంకిరెడ్డి అంజన్ రెడ్డి, ఉపాధ్య క్షులుగా జీవన్ బాబు, గ్రంధాలయ కార్యదర్శిగా మాళావతి రాము, కోశా ధికారిగా పి.వి సతీష్ ఏకగ్రీవంగా ఎన్ని కైనట్లు ఎన్నికల అధికారి మేకల రవి తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులను పలువురు న్యాయ వాదులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు.

దుర్గగుడి అధికారి ఇంట్లో ఎసిబి సోదాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వర స్వామి దేవాలయం సూపరిండెంట్ వాసా నగేష్ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న సమాచారం మేరకు అవినీతి నిరోధక శాఖ సోదాలు నిర్వహిస్తున్నారు. విజయవాడలోని కుమ్మరిపాలెంలోని లోటస్ లెజెండ్ అపార్ట్మెంట్, ఫ్లాట్ నంబర్ ఎఫ్-34లోని నివాసం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని మరో 6 చోట్ల (భీమడోలు, ద్వారకా తిరుమల, నిడదవోలు) దుర్గా దేవాలయం లోని ఏఓ కార్యాలయంతో పాటు ఏఓ బంధువుల ఇళ్లలో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు.

అభివృద్ధి బాటలో మహేశ్వరపురం

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని మహేశ్వరపురం గ్రామ పంచాయతీ ఏర్పడి నప్పుటి నుండి ఇప్పటి వరకు డ్రైనేజీ సమస్యను పరిష్కరించటంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న గ్రామ

సర్పంచ్ జువ్వనపుడి రాజును పలువురు అభినందిస్తున్నారు. పంచాయతీ నిధులతో జెసిపి ద్వారా రోడ్ల వెంబడి సైడ్ కాలువలను తవ్విస్తున్నట్లు రాజు తెలిపారు. వివరాల్లోకెళ్తే ఇంతకుముందు సర్పంచిగా చేసిన కలుగురి వెంకటేశ్వర్లు తాగునీటి సమస్యను పరిష్కరించడంలో సాధ్యమైనంత వరకు ఇంటింటికి టాప్ కనెక్షన్ ఇవ్వటంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. అలాగే అంతకుముందు సర్పంచిగా చేసిన కొల్లారెడ్డి వెంకటనారాయణ రెడ్డి గ్రామ విద్యుత్ సమస్య పరిష్కరిస్తూ ఎన్ని స్తంభాలు అయితే ఉన్నాయో వాటన్నిటికీ ట్యూబ్ లైట్ ఫిట్టింగ్ చేయించారన్నారు. పనిచేసే నాయకులను పార్టీలకతీతంగా ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకుంటారని గ్రామస్తులు సర్పంచ్లను అభినందిస్తున్నారు.

సాంబశివరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-మోపిదేవి : చల్లపల్లి మండలం కొత్త మాజేరు గ్రామానికి చెందిన యన్నం సాంబశివరావు(56) బుధవారం విద్యుత్‌ఘాతంతో మృతిచెందారు. సంఘటన వివరాలు తెలుసుకున్న చల్లపల్లి మండల సిపిఎం కార్యదర్శి యద్దనపూడి మధు, కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, కే బాబురావు, యార్లగడ్డ సోమయ్య, వేముల నాగేశ్వరరావు తదితరులు సాంబయ్య మతదేహన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

వార్షిక కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళంలో వేంచేసియున్న శ్రీ రాజ్యలక్ష్మి, భోగ లక్ష్మీ సమేత శ్రీకాకులేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహొత్సవాలు బుధవారం ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ పండితుల వేదమంత్రోర్చన నడుమ శాస్త్రోక్తంగా కళ్యాణ మహొత్సవ కార్యక్రమాలు నిర్వహించగా ఆలయ అధికారి తోట చెన్నకేశవులు పూజా కార్యక్రమాలలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం తరపున చెన్నకేశవులు స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను ఆలయ అర్చకులకు అందించారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - గంపలగూడెం : జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాల స్వామివారిని మేనేజింగ్ డైరెక్టర్ బండి వంశీకష్ణ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన పురోహితులు, అనంతరం స్వామివారి చిత్రపటం తో పాటు ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ కావూరి శశిరేఖ, ధర్మకర్తల మండల సభ్యుడు నూకల లక్ష్మణరావు ఉన్నారు.

10లోగా పింఛనుదారులు ఇకెవైసి నమోదు చేసుకోవాలి : రెహమాన్

ప్రజాశక్తి-విజయవాడ: జిల్లాలోని అన్ని ఉపఖజానా కార్యాలయాల ద్వారా పెన్షన్ పొందుతున్న పింఛన్‌దారులు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ నెల 10వ తేదీలోగా ఈకెవైసి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా ట్రెజరీ అధికారి యంహెచ్ రెహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారులు ఆధార్‌తో అనుసందానమైన ఫోన్ నెంబర్‌ను, ప్రస్తుత నివాస చిరునామాను విధిగా నమోదు చేసుకోవాలన్నారు. ఆధార్‌తో అనుసందానమైన ఫోన్ నెంబర్ లేని ఎడల ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఫోన్ నెంబర్‌ను ఆధార్ అప్‌డేట్ చేసుకుని అనంతరం జిల్లాలోని ఉపఖజానా కార్యాలయాలకు వెళ్ళి ఇకెవైసి చేయింకోవాలన్నారు. తద్వారా విశ్రాంతి ఉద్యోగికి సాంకేతికతో కూడిన ఆర్థిక భద్రత కల్పించబడుతుందన్నారు. ఈకెవైసి పూర్తి అయితే పింఛన్ దారులు తమ పెన్షన్ వివరాలను ఎస్ ఎం ఎస్ ద్వారా తెలుసుకోనేందుకు వీలు కలుగుతుందని, పింఛన్‌దారుల సౌలభ్యం కోసం ప్రతి పెన్షన్‌దారుడు ఈనెల 10వ తేది లోగా ఈకెవైసిని నమోదు చేసుకోవాలని జిల్లా ట్రెజరీ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

రెహమాన్

ముగిసిన సుందరమ్మ అంత్యక్రియలు

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తల్లి బాలత్రిపుర సుందరమ్మ అంత్యక్రియలు బుధవారం పున్నమిఘాట్‌లో జరిగాయి. లబ్బీపేటలోని ఎమ్మెల్యే నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర పున్నమిఘాట్ వరకు సాగింది. మంత్రి జోగి రమేష్, ఎంపీ నందిగం సురేష్ సహా పలువురు రాజకీయ ప్రముఖులు సుందరమ్మకు నివాళులర్పించారు.

గృహ నిర్మాణాల ప్రగతిపై రోజూ పర్యవేక్షణ : కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ: గృహ నిర్మాణాలలో యంపిడివోలు, ప్రత్యేక అధికారులు పూర్తి భాధ్యత తీసుకుని, పనుల ప్రగతిపై రోజువారి పర్యవేక్షణ చేసి లబ్దిదారులను చైతన్యవంతులు చేయడం ద్వారా గృహ నిర్మాణాలలో కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు.జిల్లాలో జగనన్న గృహ నిర్మాణాలు, నాడు-నేడు పనుల ప్రగతి, స్పందన అర్జీల పరిష్కారంపై స్థానిక కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలను పూర్తి చేయడంలో యంపిడివోలు, ప్రత్యేక అధికారులు పూర్తి పర్యవేక్షణ భాధ్యతలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిర్మాణాల భాధ్యత కేవలం గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు, గుత్తేదారులదేనన్న భావన యంపిడివోలు విడనాడి రోజువారి పర్యవేక్షణ చేపట్టినప్పుడే నిర్మాణ పనులు వేగవంతమై త్వరితగతిన పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి వారం కేటాయించిన లక్ష్యలను సాధించకపోవడానికి గల కారణాలను గమనించి తిరిగి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గృహ నిర్మాణాలను ప్రభుత్వమే పూర్తి చేస్తుందన్న భావన లబ్దిదారుల నుండి తొలగించి వారిని భాగస్వామ్యులు చేయడం ద్వారా పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాల ప్రగతిలో అలసత్వం చూపే సిబ్బంది పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకునేందుకు వెనకాడవద్దన్నారు. గృహ నిర్మాణాలను చేపట్టిన గుత్తేదారులు సకాలంలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

విశాఖ ఉక్కును కాపాడుకుంటాం

- ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎన్‌టిఆర్ జిల్లావ్యాప్తంగా నిరసనలు
- వామపక్ష నేతల గృహ నిర్బంధం, ముందస్తు అరెస్టులు

ప్రజాశక్తి-విజయవాడ:

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగ పరిశ్రమగా కొనసాగించాలని విశాఖ ఉక్కు కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా విశాఖ స్టీల్ పరిరక్షణ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త ఆందోళనల్లో భాగంగా బుధవారం ఎన్‌టిఆర్ జిల్లావ్యాప్తంగా నిరసనలు తెలిపారు. విజయవాడ నగరంతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాలో రాస్తారోకోలను భగ్నం చేసేందుకు పోలీసులు నాయకులను గృహ నిర్బంధం చేశారు. ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోరుతూ బుధవారం 'ఉక్కు' ఉద్యమం సాగింది. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో పలుచోట్ల రాస్తారోకోలు, నిరసనలు చేపట్టారు. మరికొన్నిచోట్ల రాస్తారోకోలను పోలీసులు భగ్నం చేశారు. విజయవాడ, గన్నవరం, ఇబ్రహీంపట్నం, జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, మచిలీపట్నం, హనుమాన్‌జంక్షన్, గుడివాడ తదితర ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పలుచోట్ల అఖిలపక్ష రైతు సంఘాలు, సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేశారు. పలువురు నేతలను గృహ నిర్బంధంలో ఉంచారు. మరికొందరికి నోటీసులు ఇచ్చారు. విజయవాడలో రాస్తారోకో నిర్వహించేందుకు పశువుల ఆస్పత్రి వద్ద నుండి జాతీయ రహదారి వద్దకు వెళుతున్న నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. తోపులాటలు, పెనుగులాటలు చోటుచేసుకున్నాయి. అనంతరం నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. మాజీ మంత్రి, రైతు సంఘాల సమ్వయ సమితి కన్వీనర్ వడ్డేశోభనాద్రీశ్వరరావు, ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి. కష్ణ, సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శీనివాస్, కె.దుర్గారావు, ఎ.వి.ఆర్.రాజు, సుబ్బారావు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వై.రాము, జి.రామన్న, సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఎ.వి.నాగేశ్వరరావు, కార్యదర్శులు ఉమామహేశ్వరరావు, ధనలక్ష్మి, నాయకులు ఎన్‌సిహెచ్.సుప్రజ, డివైఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.కష్ణ, ఎన్.నాగేశ్వరరావు, జిల్లా నాయకులు పీరు, ఐద్వా నాయకులు కాజ సరోజ, సిపిఐ జిల్లా నాయకులు నక్క విరభద్రరావు, నగర నాయకులు కె.ఆర్.అంజనేయులు, సిపిఐ నగర నాయకులు పాశం ఆంజనేయులు, మహిళా సంఘం నాయకురాలు కె.శైలజ, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు పి.ప్రసాద్, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు రవిచంద్ర, రాజేష్, ఐఎఫ్‌టియు నాయకులు కె.రవీంద్ర, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు రామకష్ణ, మహిళా సంఘం నాయకులు పి.పద్మ, తదితరులతోపాటు సుమారు 35 మందిని అరెస్టు చేశారు. ఈ క్రమంలో పోలీసు వాహనంలో విశక్షణారహితంగా ఎత్తిపడేయడంతో ఎస్‌ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు సోమేశ్వరరావు మోచేతికి ఇనుప రాడ్ గీసుకుపోయి రక్తస్రావం అయ్యింది. వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించారు. నిరసనకారుల అరెస్టుతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత ఏర్పడింది. అనంతరం వారిని బలవంతంగా భవానీపురం పోలీసుస్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ నేతలు స్టేషన్లోనూ నేతలు ఆందోళన నిర్వహించారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెడుతున్న మోడీ డౌన్ డౌన్, విశాఖ ప్రయివేటీకరణ విషయంలో సిఎం జగన్ ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నారని నేతలు చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఆంధ్రుల త్యాగాలకు, ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా ఉండి లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ కాకుండా కాపాడాలని నాయకులు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెగనమ్ముతోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవాన్ని మోడీ ప్రభుత్వం తాకట్టుపెడుతోందని విమర్శించారు. విశాఖ ఉక్కు కోసం ఆనాడు 32 మంది తమ ప్రాణాలను పణంగా పెట్టారని, ఎంతో వీరులు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరిస్తే చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. జాతి సంపదను కేవలం కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే బిజెపి మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. మోడీ ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. శాంతియుతంగా నిరసన చేసే హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి అన్ని విధాలా ద్రోహం చేసిన బిజెపికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో రాష్ట్రంలో ఉండే ప్రధాన రాజకీయ పార్టీలు కలిసి రావాలని కోరారు. టిడిపి, జనసేన మాటల్లో కాదని, చేతల్లో విశాఖ ఉక్కును కాపాడుకునే పోరాటంలో పోటీ పడాలని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి నివాసానికి చేరుకునే వరకు విడుదల చేయని పోలీసులు

విజయవాడలో ఆందోళన చేస్తున్న నేతలను, కార్యకర్తలను దౌర్జన్యంగా అరెస్టు చేసి పోలీసుస్టేషన్లకు తరలించిన పోలీసులు ముఖ్యమంత్రి విశాఖ పర్యటన ముగించుకుని తన నివాసానికి చేరుకునేవారు వరకు విడుదల చేయలేదు. అప్పటి వరకు పోలీస్ స్టేషన్లోనే వారిని నిర్బంధించారు. ముఖ్యమంత్రి నివాసానికి చేరుకున్న అనంతరం ఎట్టకేలకు భవానీపురం పోలీస్ స్టేషన్ నుంచి విడుదల చేశారు

కాశీనాథ్‌ను వెంటాడిన పోలీసులు

ఆస్పత్రికి వెలుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్‌ను పోలీసులు వెంటాడారు. రాత్రి ఆయన ఇంటి వద్దకు వచ్చిన పోలీసులు కాశీనాథ్‌ను గృహ నిర్బంధంలో ఉంచారు. బుధవారం ఉదయం తన ఆరోగ్యం బాగోలేదని, ఆస్పత్రికి వెళుతున్నానని, నిరసనకు వెళ్లడంలేదని చెప్పినా పోలీసులు పట్టించుకోకుండా ఆయనతోపాటు ఆస్పత్రికి సైతం వెళ్లారు. ఆస్పత్రి వద్ద కూడా ఆయనకు కాపలాగా ఉన్నారు. సాయంత్రం 3.30 గంటల వరకు నేతల ఇళ్ల వద్ద పోలీసులు ఉన్నారు.

నిర్బంధాలు, అరెస్టులు సరికాదు
సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ స్టీల్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రయత్నించిన నేతలను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచడం సరికాదని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాధ్, శ్రీదేవి, సిపిఎం, ప్రజా సంఘల జిల్లా నాయకులు బి.చిన్నారావు, కోరాడ రమణ, చింతల శ్రీను, ఝాన్సీ, కమల, నాగమణి, గోపాల్, ఖాసిం, రావూరి రమేష్, సుధాకర్, ఆనందరావు, జెట్టి వెంకటేశ్వరరావు, సీతారెడ్డి, వీరారెడ్డి, వజ్రాల వెంకటరెడ్డి, వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి తదతరులను గృహ నిర్బంధంలో ఉంచడం గర్హనీయమని ఆయన పేర్కొన్నారు. విజయవాడ, తిరువూరు, విస్సన్నపేట, నందిగామ, మైలవరం, గంపలగూడెం, ఏ కొండూరు, జగ్గయ్యపేట మండలాల్లో నిరసన తెలుపుతున్న ప్రజలను, కార్యకర్తలను అక్రమంగా అడ్డుకోవడం, నిర్బంధించటం, పోలీసుస్టేషన్లకు తరలించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అరెస్ట్, హౌస్ అరెస్ట్ చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యం సరిగా లేక ఫిజియోథెరపీ కోసం వెళ్లాలని కాశీనాథ్ చెప్పినా విడవకుండా, ఆయనతో ముగ్గురు పోలీసులు ఆస్పత్రి వరకు వెళ్ళి, చికిత్స అనంతరం కూడా ఇంటికి వచ్చి సాయంత్రం 3.30 గంటల వరకు వెంబడించడం శోచనీయమని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటల వరకు నేతలను గృహ నిర్బంధంలోనే ఉంచడం సరికాదన్నారు.

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాస్తారోకోకు వెళ్తున్న విజయవాడ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావును అడ్డుకున్నారు. పశువుల ఆసుపత్రి వద్ద అరెస్టు చేసిన నేతలను భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నాయకులు పోలీస్‌స్టేషన్‌లో సైతం ఆందోళనను కొనసాగించారు. **ప్రజాశక్తి-తిరువూరు:** తిరువూరులో సిపిఎం, సిపిఐ నాయకులు ఆందోళన నిర్వహించారు. స్థానిక బోసుబొమ్మ సెంటర్ నుండి మధిర రోడ్డు మీదుగా బోసుబొమ్మ ఆటో స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ రాస్తారోకో చేశారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూము కృష్ణయ్య, సిపిఎం సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, ఎస్వీ.భద్రం, మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - విజయవాడ రూరల్:** గొల్లపూడిలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. దీంతో ఇంటి ముందే ఆయన నిరసన తెలిపారు. **ప్రజాశక్తి-విస్సన్నపేట:** సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, మేకల జ్ఞానరత్నం, సిఐటియు మండల కార్యదర్శి షేక్ బాషా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** మండలంలోని సిపిఎం, సిఐటియు, రైతు సంఘం నాయకులను బుధవారం తెల్లవారుజామున పోలీసులు ముందస్తుగా గృహ నిర్బంధం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి రావూర్ రమేష్‌బాబు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి అరెస్టయిన వారిలో ఉన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, సిఐటియు, ఎఐటియుసి, యంసిపిఐ(యం) ఆధ్వర్యంలో విజయవాడ జగదల్‌పూర్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు జెల్లి విల్సన్, సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్, డిసిసి అధ్యక్షులు బొర్రా కిరణ్, సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.కోటేశ్వరరావు, ఎంసిపిఐయు నాయకులు జి ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని షేర్ మొహమ్మద్‌పేట గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు, మండల కార్యదర్శి సోమోజు నాగమణి, నాయకులు కోటా కృష్ణ, కాకనబోయిన లింగారువు, షేక్ గౌస్‌లను హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఇంటి వద్దే సిపిఎం నాయకులు నిరసన తెలిపారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, తమ్మినేని రాంబాబు, మార్కపూడి స్వామి తదితరులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. **ప్రజాశక్తి-గంపలగూడెం:** సిపిఎం మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డిని కొత్తపల్లిలోని తన గృహం వద్ద, చేయగా, జిల్లా నాయకులు చెరుకు వీరారెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి జానుపాటి వెంకటేశ్వర్లును కనుమూరులో అరెస్టు చేశారు. అనంతరం అరెస్టులను లెక్కచేయని పలువురు నాయకులు తోటమూలలో ఆందోళన చేపట్టారు. మండల కమిటీ సభ్యులు మీసాల గోపాలకష్ణ, గుంటుపల్లి వీరభద్రం, మల్లవరపు కుటుంబరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్, సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం, కర్రి వెంకటేశ్వరరావు, బచ్చల కూరలాజరు తదితరులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా బుధవారం నందిగామ గాంధీ సెంటర్లో కౌలు రైతు సంఘం రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, పలు ప్రజాసంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. పోలీసులు అక్రమ అరెస్టులను నాయకులు ఖండించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చనుమోలు సైదులు, ప్రజాసంఘాల నాయకులు సయ్యద్ లాల్ సలాం, వి.రవిశేఖర్, బత్తుల వెంకటేశ్వర్లు, పుల్లయ్య, ఎర్ర శ్రీనివాసరావు, ఉప్పు శ్రీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.

విశాఖ ఉక్కు ఆందోళనలపై ప్రభుత్వం ఉక్కుపాదం

నేతలకు ముందస్తుగా నోటీసులు..పలుచోట్ల నాయకుల అరెస్టులు

ప్రజాశక్తి - యంత్రాంగం

విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోరుతూ బుధవారం కృష్ణాజిల్లాల్లో చేపట్టిన రాస్తారోకోలను భగ్నం చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. గన్నవరం తదితర ప్రాంతాల్లో అఖిలపక్ష రైతు సంఘాలు, సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల నేతలను పోలీసులు విచక్షణారహితంగా అరెస్టు చేశారు. పలువురు నేతలను గృహ నిర్బంధంలో ఉంచారు. మరికొందరికి నోటీసులు ఇచ్చారు.

కలెక్టరేట్ (కృష్ణా) : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తోందని సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి విమర్శించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం సిఐటియు, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బుట్టాయిపేట సెంటర్లో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుపల్లి రవి మాట్లాడుతూ గతంలో తన వాగ్దానాలన్నీ మర్చిపోయి రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిధులు, అట్లాగే ఇతర పరిశ్రమల కొనసాగింపు మర్చిపోయి ,రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు పూనుకుందన్నారు. దానిలో భాగంగానే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమైందన్నారు. ఇది ఆపాలని 700 రోజులుగా ఉక్కు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు, ఇతర కార్మిక సంఘాలు ఆందోళనలు చేస్తున్నా గాని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేసి తీరుతామని కేంద్ర ప్రభుత్వం ప్రతిజ్ఞ చేస్తుందన్నారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కొడాలి శర్మ, సిహెచ్ రాజేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు, కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె వి గోపాలరావు, ఎం.పోలినాయుడు,బి సుబ్రహ్మణ్యం, ఈడే రామారావు, సిహెచ్ విజయలక్ష్మి, బి భవాని, సిహెచ్ సుజాత, సిహెచ్ అరుణ ,పి నాగయ్య, ఎం పద్మ, సిహెచ్ జయరావు ,తదితరులు పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్ :** విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాట కమిటీ, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపుమేరకు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పోరాట కమిటీ, సిఐటియు ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలని గత 810 రోజులుగా పోరాటం చేస్తున్న కార్మికులకు మద్దతుగా హనుమాన్ జంక్షన్‌లోని నాలుగురోడ్లలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సెంటర్లో రాస్తారోకో చేసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం 16,500 మంది రైతులు 26 వేల ఎకరాలను త్యాగం చేశారన్నారు. దీనికి సంబంధించి రూ.3 లక్షల కోట్ల ఆస్తిని కేవలం రూ.30 వేల కోట్ల బుక్ వ్యాల్యూ చూపించి అమ్మాలని చూడటం దారుణమన్నారు. 2022 వరకు స్టీల్ ప్లాంట్ రూ.950 కోట్ల లాభాలను ఆర్జిస్తూ వచ్చిందన్నారు. ఈ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం సొంత గనులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయటమే కాకుండా 100 శాతం ఉత్పత్తి చేయడానికి ప్రైవేట్ వ్యక్తుల నుంచి టెండర్లు పిలవటం దారుణమన్నారు. ఇప్పటివరకు స్టీల్ ప్లాంట్ పన్నుల రూపంలో కేంద్రానికి రూ.50 వేల కోట్లు, రాష్ట్రానికి రూ.15 వేల కోట్లు చెల్లించిందన్నారు. ప్రస్తుతం దీని నిర్వహణకు కేంద్రం రూ.5000 కోట్లు గ్రాంటు ఇచ్చి ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ మాట్లాడుతూ 32 మంది ప్రజల బలిదానాలతో ఏర్పడిన స్టీల్ ప్లాంట్ పట్ల ఆది నుండి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో ఉందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకానికి కేంద్రం ప్రయత్నిస్తున్నా రాష్ట్రప్రభుత్వం కనీసం స్పందించకపోవటానికి పాస్కోతో కుదుర్చుకున్న ఒప్పందాలు ప్లాంట్ భూములు కాజేయాలన్న కుట్రలే ప్రధాన కారణమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయింపు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం గత నాలుగు సంవత్సరాలుగా చూస్తూనే ఉన్నామన్నారు. రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 1989, 1992, 1998లో ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ప్రయత్నాలను అప్పటి తెలుగుదేశం పార్టీ ఎంపీలు పోరాడి అడ్డుకున్నారన్నారు. ప్రస్తుతం 28 మంది ఎంపీలు, 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారంటున్న వైసీపీ ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారం అమ్మేస్తామని కేంద్రం చెబుతుంటే కనీసం ఎందుకు నోరు ఎత్తటం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు బేతా శ్రీనివాసరావు, మండల తెలుగు రైతు అధ్యక్షులు తుమ్మల జగన్మోహనరావు, రైతు సంఘం మండల కార్యదర్శి తోట సాంబశివరావు, సిపిఎం మండల నాయకులు నల్లి ఆంజనేయులు, రాజనాల సురేష్, అబ్దుల్ భారీ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అట్లూరి శ్రీనివాసరావు, యార్లగడ్డ సత్యనారాయణ, గార్లపాటి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం :** విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేటీకరణను నిలిపేయాలని కోరుతూ సిఐటియు, రైతుసంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు, 'ప్రయివేటీకరణ ఆపాలి అంటూ నినాదాలు చేశారు. పోలీసులు రాస్తారోకో నిలువరించే ప్రయత్నం చేశారు. అయినా నాయకులు శాంతియుతంగా ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు తెల్లాకుల లక్ష్మణ స్వామి ప్రసంగిస్తూ అనేక త్యాగాలు చేసి సాధించుకున్న ఉక్కు కర్మాగారాన్ని మోడీ ప్రయివేటీకరణ చేస్తున్నాడని విమర్శించారు. మోడీ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మేస్తున్నాడన్నారు. రాష్ట్రంలో వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు ఉక్కు కర్మాగారం విషయమై నోరు విప్పడం లేదని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండా వీరాస్వామి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వాన్ని సాగనంపితేనే ఉక్కు ప్రయివేటీకరణ ఆగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, ఆజ్మీర వెంకటేశ్వరరావు, మరియదాసు, గన్నవరం పంచాయతీ బోర్డు సభ్యులు గుండి మెడ ఉదయ్, మాజీ ఉప సర్పంచ్ సర్దార్, మిరపా నాగేశ్వరరావు, సుబ్బారెడ్డి, టి ఎన్ టి యు సి నాయకుడు నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** విశాఖ ఉక్కును పోరాటాల ద్వారా గుడివాడ పట్టణంలో ఆటోనగర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ మూడు లక్షల కోట్లు విలువ చేసే విశాఖ పరిశ్రమను వేలకోట్లకు అమ్మడం ప్రజల ఆస్తులను పెట్టుబడిదారులకు కట్టబెట్టడమేనన్నారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ యజమానుల సంఘం అధ్యక్షుడు గుత్తా చంటి మాట్లాడుతూ రోజుకి 2000 లారీలకు ఉపాధి కల్పించే పరిశ్రమని అమ్మడం దారుణమన్నారు. సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు మాట్లాడుతూ మోడీ విధానాలను వ్యతిరేకించాలని ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు రాష్ట్ర సంఘ నాయకులు చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యం, ఐద్వాకార్యదర్శి పి రజిని, కోశాధికారి వీరమ్మ, కె వి పి ఎస్ నాయకులు యేసయ్య, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు ఆర్ కొండ, రెడ్డి నాగరాజు, కోరుమిల్లి వెంకటేశ్వరరావు, ఏసు పాదం, ఆటోనగర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పరిరక్షణ పోరాట సమితి రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు బుధవారం ఆందోళనకు సిద్ధమవుతున్న నాయకులను ముందస్తుగా సానిక కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకుని నిర్బంధించారు. శాంతి బధ్రతల దష్ట్యా బయటకు రాకూడదని గహనిర్బంధం నోటీసులు ఇస్తే ఇక్కడకు ఎలా వచ్చారని పోలీసులు నాయకులను ప్రశ్నించారు. స్టేషన్‌కు రావాలని హుకుం జారీచేశారు. ఏమి తప్పు చేశామని అరెస్టుచేస్తారని ప్రశ్నించారు. తామేమైనా టెర్రరిస్టులమా, దొంగలమా ఎందుకు నిర్బందిస్తున్నారని సిపిఎం నాయకులు ఆర్.రఘు, కోసూరు శివనాగేంద్రం, బి.రాజేష్, బాలగంగాధర్, కీర్తి ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం వరకు పోలీసులు సీపీఎం కార్యాలయం వద్దే ఉండి నాయకులను బయటకు రానివ్వలేదు.

విజయవాడలో వడ్డే శోభనాద్రీశ్వరరావును అరెస్టు చేస్తున్న పోలీసులు

ఉయ్యూరులో పోలీసులతో మాట్లాడుతున్న ఆర్.రఘు, కె.శివనాగేంద్ర

గుడివాడలో

గన్నవరంలో

భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలి

కృష్ణాజిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.గోపాలరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

వాతావరణ పరిస్థితులు, ఇసుక అందుబాటులో లేకపోవటం, ధరలు విపరీతంగా పెరిగిపోయిన కారణాలతో పస్తులుంటున్న భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.గోపాలరావు డిమాండ్‌చేశారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు రక్షణ సౌకర్యాలు కల్పించాలని, పారిశ్రామిక ప్రమాదాల నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశ్రమల తనిఖీలను నిలుపుదల చేయడంతో, పరిశ్రమల యాజమాన్యాలు ఇష్టానుసారం నైపుణ్యం లేని కార్మికులతో ప్రమాద భరిత ప్రాంతాలలో పనిచేయించడం వల్ల ప్రమాదాలు జరిగి అన్యాయంగా కార్మికులు చనిపోతున్నారన్నారు. మోడీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రాష్ట్రంలో అమలు చేయడానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తొందరపడుతోందన్నారు. రాష్ట్రంలోని 30 లక్షల నిర్మాణ కార్మికుల కుటుంబాల సుదీర్ఘ పోరాటం ద్వారా సంక్షేమ బోర్డు సాధించామన్నారు. సంక్షేమ బోర్డుని పక్కదారి పట్టిస్తున్న పాలకుల విధానాలని కార్మిక వర్గం ఐక్యంగా తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. భవన నిర్మాణ కార్మికులు నిత్యం ప్రమాదాల అంచున పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామని చెప్పారు. రెక్కాడితేగానీ, కడుపు నిండని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ తరుణంలో ఏ కార్మికునికైనా ఆరోగ్యం సహకరించకపోయినా, విధుల్లో ప్రమాదాలు సంభవించినా ఆ కుటుంబం రోడ్డున పడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికుల పిల్లల చదువులు, పెళ్ళిళ్లు, తల్లితండ్రుల వైద్యం, ఇంటి అద్దెలకు అప్పులు చేసి వాటిని తీర్చలేని పరిస్థితి వుందన్నారు. సంక్షేమ బోర్డు నుండి తరలించిన నిధిని బోర్డుకి జమ చేయాలనీ, పెండింగ్‌లో ఉన్న కార్డులు వెంటనే ఇవ్వాలనీ, వైఎస్ఆర్ ప్రభుత్వం నిలుపుదల చేసిన క్లైయిములు వెంటనే పరిష్కరించాలని కోరారు. మేడే స్ఫూర్తితో భవన నిర్మాణ సంక్షేమ బోర్డు రక్షణ కోసం ప్రతిన బూని ఉద్యమిద్దామని పిలుపు నిచ్చారు.

రూ.21 లక్షలతో పిఎసిఎస్ భవన నిర్మాణం

కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అరిగే శివరామకృష్ణ

ప్రజాశక్తి-పమిడిముక్కల

రూ.21 లక్షలతో పమిడిముక్కల మండలం మేడూరు శివారు దూడిపూడిపాలెంలోని విజయలక్ష్మి ప్రాథమిక సహకార సంఘం నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అరిగే శివరామకృష్ణ తెలిపారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరావు, పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై శంకుస్థాపన చేస్తారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా అండదండగా ఉంటుందన్నారు. సహకార రంగాన్ని బలోపేతం చేయటం ద్వారా సహకార బ్యాంకులు, పిఎసిఎస్‌ల ద్వారా రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. రైతులకు

వ్యవసాయానికి అవసరమైన రుణాలను అందజేస్తోందన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు పిఎసిఎస్‌ల ద్వారా అందజేస్తున్నామన్నారు. పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. మండలానికి చెందిన అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

అక్రమ అరెస్టులను ఖండించిన సిఐటియు

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అయిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయరాదని జిల్లాలో రాస్తారోకో చేస్తున్న నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేయడాన్ని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ.వెంకటేశ్వరరావు, ఎన్ సిహెచ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలియజేసే హక్కులను కూడా పోలీసులు కాలరాస్తున్నారని వారు పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్‌కి మకుటమని, దాన్ని మోడీ ప్రభుత్వం అమ్మడానికి వీలు లేదని ఆందోళనకు పూనుకుంటే నిర్బంధం ప్రయోగించడం, అరెస్టులు చేయడం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో అర్థమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో నిన్న రాత్రి నుండి పోలీసులు సిఐటియు, సీపీఎం రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలకు నోటీసులు ఇవ్వడం, గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చొరవ చేయకపోగా ఆందోళనలు చేస్తున్న వారిని అరెస్ట్ చేయడం, అక్రమంగా నిర్బంధించడం శోచనీయమని వివరించారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలందరినీ వెంటనే బేషరతుగా విడుదల చేయాలని కోరారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాన్ని విడనాడాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

పర్యాటక ప్రదేశంగా గాంధీహిల్

మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం గాంధీ హిల్‌ను పరిశీలించారు. దీనిని పర్యాటక ప్రదేశంగా రూపొందించడంపై ప్రత్యేక దష్టి సారించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. నగర ప్రజలు ఈ వేసవి కాలం సాయంత్రం వేళల్లో గాంధీ హిల్‌కు వచ్చే విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నారుల నుండి పెద్ద వాళ్ల వరకు ప్రతి ఒక్కరికి ఆహ్లాదాన్ని అందించేలా ప్రత్యేక దష్టి సారించామన్నారు. కళాకతులను మరింత సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఈపర్యటనలో కార్పొరేటర్ అబ్దుల్ అకీమ్ అర్షద్, డిప్యూటీ సిటి ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు నారాయణమూర్తి, ఎఎస్ఎస్.ప్రసాద్, ఏ.డి.హెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రిటైనింగ్ వాల్ పార్క్ పనుల పరిశీలన

ప్రజాశక్తి – విజయవాడ : కష్ణలంక వారధి పక్కన రాణిగారి తోట రిటైనింగ్ వాల్ వద్ద నిర్మిస్తున్న పార్క్ పనులను నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం పరిశీలించారు. పార్కుల్లో జరుగుతున్న ఆధునీకరణ పనులను పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగితెలుసుకున్నారు. ఈపర్యటనలో చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, వి.చంద్ర శేఖర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరీముల్లా, ఎడిహెచ్. శ్రీనివాసు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

నూతన రైతు బజార్లకు పరికరాల సరఫరాకు టెండర్లు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : నూతన రైతు బజార్లలో సిసి కెమెరాలు, ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు, ఆఫీస్ ఫర్నిచర్లను సరఫరా చేసేందుకు ఆసక్తిగల గుత్తేదారులు ముందుకు రావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి సంపత్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో ఇటీవల ప్రారంభించిన మూడు నూతన రైతు బజార్లలో 48 సిసి కెమెరాలు, మూడు 30 కేజిల ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు, మూడు 150 కేజిల ఎక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు , మూడు ఆఫీస్ టేబుల్స్, మూడు ఎస్ టైప్ కూర్చీలు,14 ప్లాస్టిక్ కూర్చీలు, మూడు ఇనుప బీరువాలు, రెండు ఇనుప రాక్‌లు సరఫరా చేసేందుకు ఆసక్తిగలిగిన గుత్తేదారులు ఈనెల 10వ తేదీ సాయంత్రం 5గంటలలోపు కొటేషన్లతో సీల్డ్ టెండర్లను సమర్పించాలని కోరారు. రూ.15 వేల ధరావత్తు సొమ్మును అగ్రికల్చర్ మార్కెటింగ్ డిపార్టమెంట్ రైతుబజార్లు కృష్ణాజిల్లా విజయవాడ వారి పేరున డిడి తీసి జత చేయాల్సి ఉంటుందని తెలిపారు. రూ.3 వేలను డిడి రూపంలో చెల్లించి టెండర్ ఫారం పొందాలని కోరారు.

పంటల పరిశీలన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాలతో పాడైపోయిన అరటి దాళ్వా వరి మొక్కజొన్న పంటలను బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ పరిశీలించారు. ఈ

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD.

O.S.No.110 of 2021

Between:
Union Bank of India,
[A Govt. of India undertaking]
[formerly]Andra Bank
rep.by Manager, Credit Card Division
Head Office, Koti, Sultan Bazar, Hyderabad.
...Plaintiff.

AND

Smt. Susikonda Vijayalakshmi,
W/o, Mr. S.Nages Rao
Aged about 34yrs, Occ: Business
Block no.3, Plot no.11, New MIG,
H.B.Colony, Bhavanipuram, Vijayawada.

...Defendant

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 110 of 2021 on the file of Hon'ble V Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs. 4,09,180.04 to your credit card ending with no -6003. You are therefore directed to appear in person or through Advocate on 27.7.23 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]

M.V.NAGARAJ
V.V.S.ANNARAM
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18,
Chikkadapalli,Hyderabad.
Cell:98496-66587

మొదటి పేజీ తరువాయి

ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలపై గందరగోళం

తర్వాత తాము ఎక్కడికి వెళ్లాలనేది ప్రశ్నార్థకమవుతోందని, ఇప్పుడు ఉన్న చోటకు ఎవరైనా లాబీయింగ్ చేసుకుని వస్తే తిరిగి తాము ఏ మారుమూలకో వెళ్లాల్సి ఉంటుందని ఆందోళన చెందుతున్నారు. మండల విద్యాశాఖాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాలతోపాటు సమగ్ర శిక్షలో కమిషనర్ ఉత్తర్వులు లేకుండా ఉపాధ్యాయులుగా ఉండి బోధనేతర పనుల్లో కొనసాగుతున్న వారంతా వెనక్కి వెళ్లాల్సి ఉంటుందని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. దీంతో డిప్యూటేషన్లపై కొనసాగుతున్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి మాత పాఠశాలలకు పంపాలి. జనవరిలో ఉపాధ్యాయులు బదిలీల ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించడంతో బదిలీల ప్రక్రియ నిలిచిపోయింది. ఈనేపథ్యంలో పాఠశాలల పునః ప్రారంభ సమయానికి ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఎంతవరకు జరుగుతుందో అర్థం అవ్వడం లేదు. ఈ పరిణామాలు ఉపాధ్యాయులను గందరగోళానికి గురిచేస్తున్నాయి.

అక్టోబర్‌కు ఫిషింగ్ హార్బర్ సిద్ధం

పూడికకు ప్రధాన కారణంగా ఉందని, దీని నివారణకు దక్షిణం వైపు 1240 మీటర్లు, ఉత్తరం వైపు 1150 మీటర్ల పొడవైన గోడ నిర్మాణం జరుగుతోందన్నారు. మత్స్యకారులు ఫిషింగ్ చేసిన తర్వాత దిగుమతి కోసం ఒకేసారి 600 బోట్లు నిలబడేందుకు 790 మీటర్ల కె వాల్ కూడా నిర్మితమవుతుందన్నారు. మత్స్య సంపద ఎగుమతి దిగుమతుల కోసం మరింత మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, పనులన్నీ శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ముడా చైర్మన్ భవాని విఠల్, మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ తంటిపూడి కవితా థామస్ నోబుల్ మాట్లాడుతూ సముద్రంలో చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్న మచిలీపట్నం పరిసర ప్రాంతాల మత్స్యకారుల చిరకాల స్వప్నం మరికొద్ది నెలల్లో పూర్తయ్యే ఫిషింగ్ హార్బర్‌తో నెరవేరుతుందని అన్నారు. 2009 నుండి సముద్రపు మొగలో పూడిక తీయించాలన్న డిమాండ్ ఈ ప్రాంతంలో ఉందన్నారు. కేవలం సముద్రపు పోటు సమయంలోనే చేపల వేటకు వెళ్లే పడవలు తీరానికి వస్తున్నాయని, తిరిగే సమయంలో మొగలో పూడిక సమస్య తీవ్రంగా ఉండడంతో పడవలు సముద్రంలోనికి వెళ్లేందుకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. నిత్యం మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యపై మాజీ మంత్రి, శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దష్టికి తీసుకువెళ్లగా, కేవలం మచిలీపట్నంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 చోట్ల ఆధునిక వసతులతో కూడిన ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఫిషింగ్ హార్బర్ అభివద్ధి, జట్టీల నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రభుత్వం చేస్తున్న కషిలో భాగంగా మత్స్యకారులకు రూ.348 కోట్లతో మెరుగైన సౌకర్యాలు ఏర్పాటుకు రూపకల్పన జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ ఎన్‌డిఎస్ ప్రసాద్, ముడా వైస్ చైర్మన్ కె.రాజ్యలక్ష్మి, ప్లానింగ్ అధికారి సుజన కుమారి, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

గ్లోబల్ డ్రోన్ హబ్‌గా భారత్

ఉందన్నారు. ఈ కషిలో భాగస్వాములైన వారిని గవర్నర్ అభినందించారు. ఈ సందర్భంగా వివిధ ఇంజనీరింగ్ బ్రాంచ్లలో మెరిట్ సాధించిన విద్యార్థులకు గవర్నర్ చేతుల మీదుగా బంగారు, వెండి పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్, ఇజ్రాయిల్ డ్రోనిక్స్ ఇంజనీరింగ్ కంపెనీ సీఈవో నిర్ జెండ్లర్, జేఎన్టీయూ కాకినాడ వైస్ ఛాన్సర్ జీవీకే ప్రసాద రాజు మాట్లాడారు. తొలుత గవర్నర్‌కు కష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ స్వాగతం పలికారు. ధనేకుల ఇన్స్టిట్యూట్ చైర్మన్ దనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్, డైరెక్టర్ డీకే ఆర్కే రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె రవి, అకాడమిక్స్, ఆర్అండ్‌డి డీన్ డాక్టర్ ఆర్ సత్య ప్రసాద్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డాక్టర్ ఎం.వంశీకష్ణ, వివిధ విభాగాల అధిపతులు, డ్రోన్ పరిశోధన కేంద్రం ఇన్చార్జి గంటా విగ్నేష్, ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కోర్టు ప్రకటన

In the Court of the V Addl. Junior Civil judge at Vijayawada
O.S No: 1851/2019
I.A No: 291/2022

Between:-
Orusu Padma
.... Petitioner/ Plaintiff
And
Orsu NarasimhaRao (Since died) and others ....Respondents
R2 Orsu VenkataRao, S/o Late NarasimhaRao, Flat No: 403, Vyshnavi Homes, Nellore.
R5 Orsu SundaraRao, S/o late NarasimhaRao, Lotus Apartments, Ayodhanagar, Vijayawada-3
..........2nd & 5th Respondents

పై నెంబరు పిటీషన్ నందు 2వ మరియు 5వ రెస్పాండెంట్స్‌కు నోటీసులను అందజేయు నిమిత్తం ది.15-06-2023వ తేదికి వాయిదా అయివున్నది. కనుక సదరు వాయిదా రోజు ఉదయం 10.30ని॥లకు పైకోర్టు వారి ఎదుట హాజరై ఏమైన ఆక్షేపణలు వున్నయెడల తెలుపు కొనవలెను. లేనియెడల పరోక్షమున విచారించి తీర్మాంచెదరని యిందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది 15-06-2023

ఇట్లు:-
కె.వి.వి. పరమేశ్వరరావు, యం.వి.జి. మహేంద్రనాద్, బి.హేమ, పిటీషనర్ / వాది తరుపు న్యాయవాదులు, యన్.ఆర్.పి రోడ్డు, గాంధీనగర్, విజయవాడ-3,
ఫోన్:9849599248

కోర్టు ప్రకటన

In the Court of the Ist Addl. Junior Civil judge at Vijayawada
O.S No: 148/2022

Between:-
Chinnam Rajagopal, Prop : Sri Bhagavan Enterprises, Vijayawada ..... Plaintiff
And
The chief Manging director union bankof India, union Bank Bhavan Mumbai , and others ....Defendants
To, Dhamendra Singh, Prop D.F.I Services Jayandra Bhavan Ist floor , chuilla Mohalla, Mayur Vihar, Phase-1 New Delhi .... 6th Defendant

పై నెంబరు దావా యందు 6వ ప్రతివాదికి దావా సమన్లు అందజేయు నిమిత్తం ది.28-06-2023వ తేదికి వాయిదా అయివున్నది. కనుక సదరు వాయిదా రోజు ఉదయం 10.30ని॥లకు పైకోర్టు వారి ఎదుట హాజరై ఏమైన ఆక్షేపణలు వున్నయెడల తెలుపు కొనవలెను. లేనియెడల పరోక్షమున విచారించి తీర్మాంచెదరని యిందు మూలంగా తెలియ జేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది 28-06-2023

ఇట్లు:-
కె.వి.వి. పరమేశ్వరరావు, యం.వి.జి. మహేంద్రనాద్,బి.హేమ, వాది తరుపు న్యాయవాదులు, యన్.ఆర్.పి రోడ్డు, గాంధీనగర్, విజయవాడ-3,
ఫోన్:9849599248

మహారాజశ్రీ గుడివాడ 11డవ అదనపు జిల్లా జడ్జిగారి కోర్టులో
ఐ.ఎ. నెం. 406/2022 ఇన్ ఐ.ఎ. 1284/2018 ఇన్ ఎ.ఎస్. 130/2010

బిట్వీన్
1) ఉప్పలపాటి వీరభద్రరావు (డైడ్)
2. కాప లక్ష్మికాంతమ్మ మరియు ముగ్గురు అదర్స్
...పిటీషనర్స్/అప్పిలెంట్లు

మరియు
1) అడుసుమిల్లి వెంకట కృష్ణారావు (డైడ్) అండ్ అదర్స
ఆర్9) శాఖమూరి రాజగోపాల్ నాయుడు, తండ్రి: U/s Not known, హిందువు, వయస్సు 85 సం॥ Dought as Protector, Flat No.303 (DSP House), Rushivatika Old Age Home, Raofin Real Estate Venture, Bhargavi Nagar, China Avutapalli, Gannavaram JCJC.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ నెం.9కి నోటీసు పేపరు పబ్లికేషన్ ద్వారా సర్వు చేయించుటకు పిటీషన్‌ను ది. 10-5-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన రెస్పాండెంటు నెం.9 స్వయంగా గానీ, వారి అడ్వకేటు గారి ద్వారా గాని పై తేదీన పై కోర్టులో ఉదయం 10-30 గం.లకు హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల పిటీషన్‌ను రెస్పాడెంటు 9 పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

గుడివాడ
ది.3-5-2023

ఎస్.వి.పాండురంగారావు,
అడ్వకేట్, గుడివాడ.
ఫోన్ : 08674-242789

మహారాజశ్రీ గుడివాడ 11డవ అదనపు జిల్లా జడ్జిగారి కోర్టులో
ఐ.ఎ. నెం. 405/2022 ఇన్ ఎ.ఎస్. 130/2010

బిట్వీన్
1) ఉప్పలపాటి వీరభద్రరావు (డైడ్)
2. కాప లక్ష్మికాంతమ్మ మరియు ముగ్గురు అదర్స్
...పిటీషనర్స్/అప్పిలెంట్లు

మరియు
1) అడుసుమిల్లి వెంకట కృష్ణారావు (డైడ్) అండ్ అదర్స
ఆర్9) శాఖమూరి రాజగోపాల్ నాయుడు, తండ్రి: U/s Not known, హిందువు, వయస్సు 85 సం॥ Dought as Protector, Flat No.303 (DSP House), Rushivatika Old Age Home, Raofin Real Estate Venture, Bhargavi Nagar, China Avutapalli, Gannavaram JCJC.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ నెం.9కి నోటీసు పేపరు పబ్లికేషన్ ద్వారా సర్వు చేయించుటకు పిటీషన్‌ను ది. 10-5-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన రెస్పాండెంటు నెం.9 స్వయంగా గానీ, వారి అడ్వకేటు గారి ద్వారా గాని పై తేదీన పై కోర్టులో ఉదయం 10-30 గం.లకు హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల పిటీషన్‌ను రెస్పాడెంటు 9 పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

గుడివాడ
ది.3-5-2023

ఎస్.వి.పాండురంగారావు,
అడ్వకేట్, గుడివాడ.
ఫోన్ : 08674-242789

ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినది

కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని నరసింహపురం కాపురస్తులు యలవర్తి వెంకటేశ్వరావు భార్య మమత. అను మేము ఏప్రిల్ 25వ తేదీన (మల్లిపెద్ది మమత) అనే పేరు గల 10 వ తరగతి మార్కు లిస్టు, మరియు టిసి ఒరిజినల్ సర్టిఫికెట్స్ జిరాక్స్ తీయించే నిమిత్తం నరసింహపురం గ్రామం నుంచి కోడూరు వస్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల నా ఫోన్ నెంబర్ కు 9000237332 గాని లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో గాని సమాచారం ఇవ్వవలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు,
యలవర్తి వెంకటేశ్వరావు
సెల్ : 9000237332
కోడూరు మండలం.

KONDAPALLI MUNICIPALITY : KONDAPALLI

Tender Notice No .4561427/2023-E1 **Dt. 03-05-2023**

E-PROCUREMENT TENDER NOTICE

1 No. of Works	:	5 No
2 Total value of Works	:	Rs. 10,54,068.00
3 Bid Document Download Starting Date	:	03-05-2023, 11.00 AM
4 Bid Document Download End Date	:	08-05-2023, 10-05-2023 02.30 PM
5 Last Date & Time for receipt of bids	:	08-05-2023, 10-05-2023 03.00 PM
6 Bid Opening Date	:	08-05-2023, 10-05-2023 03.30 PM

Further details can be seen @ e-Procurement market place at
www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, KONDAPALLI MUNICIPALITY: KONDAPALLI

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి - మొవ్వ

మొవ్వ మండలం పాలంకిపాడు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోగా,

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు

సర్వం కోల్పోయిన ఇస్మాయిల్ కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మువ్వ మండల శాఖ బుధవారం తహశీల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ చేతుల మీదుగా సహాయం అందించారు. వంట సామాగ్రి, స్టీల్ సామాగ్రి, బకెట్, హైజినిక్ కిట్స్, కాస్మెటిక్స్, దోమతెర, దుస్తులు అందించారు. రెవెన్యూ శాఖ తరపున బియ్యం, పంచదార, కందిపప్పు తదితర నిత్యవసరాలు, ఎనాజిక్ కంగన్వాటర్(జపాన్) రూ.2వేలు, గ్రామ సర్పంచ్ తరపున ఈడే రామకృష్ణ రూ.3000 ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, కోనేరు రాజేంద్రప్రసాద్, గొరివర్తి వెంకటరమణ, మద్దాల కామేశ్వరరావు, దోనేపూడి శివరామయ్య, జొన్నలగడ్డ హనుమకుమార్, విఆర్ఓ కె శ్రీనివాసరావు, గ్రామస్తులు ఈడే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి మండలంలోని పెద్దతుమ్మిడి గ్రామపంచాయతీ శివారు బండ్లగూడెం గ్రామంలోని శ్రీ సత్య

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి జోగి రమేష్ తదితరులు

కోదండ రామాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణశాఖామంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ఎంపీపీ వెలివల చిన్నబాబు, సుజ్ఞానం మహేష్, మలిశెట్టి రాజబాబు, మట్ట నాగబాబు, మద్దాల నరేష్, పాలడుగు బాబూరావు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వికాస్ రెయిన్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ

స్థానిక సత్యనారాయణపురంలోని వికాస్ రెయిన్‌బో ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో బుధవారం ఎల్‌కెజీ-యుకెజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. చిన్నతనంలోనే పెద్దల పట్ల గౌరవం ఉన్న విద్యార్థులు ఎదిగే కొద్దీ ఉన్నత విద్యను అభ్యసిస్తారన్నారు. గత 30 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించిన పి.రామచంద్రశేఖర్ దగ్గర చదువుకున్న విద్యార్థులు నేడు ప్రభుత్వ ఉద్యోగులుగా, టెక్నాలజీలో ఉద్యోగాల్లో ఉన్నారన్నారు. 200 మందికి సర్టిఫికెట్లు, మెడల్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న నిర్వాహకులు



మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్

రైతులకు పరిహారాన్ని అందజేయాలి

ప్రజాశక్తి-కోడూరు

ఉప్పునీటి ముంపునకు గురై నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం అందించాలని, కోడూరు రామకృష్ణాపురం రహదారి నిర్మించాలని, రామకష్ణాపురం మంచినీటి సమస్య పరిష్కరించాలని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్, మండలి వెంకట్రామ్ ప్రజా సమస్యలపై వైయస్సార్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. పాలకాయతిప్ప అవుట్ పాల్స్ స్లూయిస్ నుంచి సముద్రం వరకు ఉన్న మైనర్ డ్రైన్‌ను తవ్వటంతోనే పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయని ఆరోపించారు. సి ఆర్ జెడ్ నిబంధనలను అతిక్రమించి అక్రమంగా ఇసుక మట్టి రవాణా చేసిన కారణంగానే రామకృష్ణాపురం,కోడూరు రహదారులు ధ్వంసమయ్యాయని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలచే ఎన్నుకోబడిన గ్రామ సర్పంచులకు విలువనివ్వకుండా గ్రామపంచాయతీ నిధులను దారి మళ్లిస్తూ ప్రశ్నించిన వారిని అణచివేస్తూ రాజ్యాంగ హక్కులను హరించివేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని అవగాహన చేసుకుని రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడి పాముల కృష్ణకుమారి, తెలుగు మహిళా నాయకురాలు బండే కనకదుర్గ, సుంకర లక్ష్మి, తెలుగుదేశం పార్టీ నేతలు మద్దూరి కాంతారావు, బడే గాంధీ, బడే వీరబాబు, అద్దంకి పాండురంగారావు, కాగిత రామారావు, గుడిసేవ సూర్యనారాయణ, తోట రాంబాబు, అప్పికట్ల రవీంద్ర, దేవన బోయిన వెంకటేశ్వరరావు, కొక్కిలిగడ్డ సముద్రాలు, బడే పిచ్చియ్య, ఇజ్జినేని శివాజీ, వేములపల్లి రాజేష్,కొప్పనాతి సత్యనారాయణ, తోపాటు పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించొద్దు : కమిషనర్

ప్రజాశక్తి-గుడివాడ

సచివాలయ సిబ్బంది సమయపాలనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పబోవని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ హెచ్చరించారు. బుధవారం స్థానిక 8, 10, 11వ వార్డుల సచివాలయాలను మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో సంక్షేమ పథకాలు, పర్సనల్, సెలవు రిజిస్టర్ల, మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణపై సచివాలయ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా సచివాలయ ఉద్యోగులు పాటించాలన్నారు. రికార్డుల నిర్వహణలో సమయపాలనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పబోవని హెచ్చరించారు. స్పందన, జగనన్నకి చెబుదాం కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన కమిషనర్ మురళీకృష్ణ

ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావం ఎక్కువ : సారథి

ప్రజాశక్తి-గుడివాడ

ఇప్పటి వరకు కొడాలి నాని మద్యం, డబ్బుతో ప్రజల నుండి ఓట్లు దండుకుని, 4సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని జనసేన నాయకుడు పాలంకి సారథిబాబు విమర్శించారు. బుధవారం బోతవోలు శివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం, డబ్బు లేకుండా పోటీ చేస్తే తాను కొడాలి నాని ఓడిస్తానన్నారు. అవసరమైతే శివాలయంలో ప్రమాణాలు చేయడానికి తాను సిద్ధమని సవాల్ విసిరారు. 2024 ఎన్నికల్లో ఓటుకు నోటు, మద్యం ఇవ్వనని ప్రమాణం చేస్తే కొడాలి నానిపై పోటీ చేయడానికి జనసేన పార్టీ తరపున తాను సిద్ధమని ఆయన సవాల్‌విసిరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నోబుల్ నాయుడు, అజ్జా కృష్ణ, వడ్డెగిరి రాంబాబు, జంప వామనరావు, కొట్టే శివ తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌పి మురళీధర్ ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మోపిదేవి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మోపిదేవిలోని శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని బుధవారం అవనిగడ్డ

డిఎస్‌పి మురళీధర్ ప్రత్యేక పూజలు

డిఎస్పి మురళీధర్ దర్శించుకున్నారు. అవనిగడ్డ డిఎస్పీగా బదిలీపై వచ్చిన ఆయన తొలుత స్వామివారిని దర్శించుకుని ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అధికారులు డిఎస్పికి స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఆయన వెంట పలువురు సిబ్బంది ఉన్నారు.

5న గురవమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండల పరిధిలోని ఉత్తర చిరువోలు లంక గ్రామంలోని శ్రీ గురవమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహించనున్నారు. గ్రామంలోని గురవమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద వార్షిక జాతరను ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయాన్ని వార్షిక జాతర మహోత్సవానికి సుందరంగా అలంకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ నడకుదిటి గోవిందరావు, పంచాయతీ సర్పంచ్ చింతా శ్రీనివాసరావు, నడకుదిటి పున్నయ్య శాస్త్రులు, నడకుదిటి రాములు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

పాఠశాలల్లో పనులు వేగంగా చేపట్టాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు(గన్నవరం)

నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల్లో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఎంపిడిఒ జి.ఎస్.వి శేషగిరిరావు కోరారు.

ఉంగుటూరు మండలంలో నాడు-నేడు ఫేజ్ -2, జగనన్న విద్యా కానుక పథకంపై పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో బుధవారం ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ నాడు-నేడు పథకం ద్వారా ప్రాథమిక మౌలిక సదుపాయాలు కల్పన లక్ష్యంగా చర్యలు తీసుకున్నారన్నారు. పాఠశాలల రూప రేఖలను సమూలంగా మారిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎస్‌ఎ ఎఇ పి.గంగ రాజు, ఎఎంఒ, సిఎంఒ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టామహోత్సవం

ప్రజాశక్తి-గుడివాడ

స్థానిక ఎన్టీఆర్ కాలనీలో ది ఫిషర్ మ్యాన్ సొసైటీ యూత్ ఆధ్వర్యంలో నిర్మించిన శిఖర, కలశ సహిత శ్రీ విజయ గణపతి స్వామి వారి దేవస్థానంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొడాలి నాని

భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు

ఫిజియోథెరపి కోసం వెళ్తున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ వెంట పోలీసులు

విజయవాడలో రాస్తారోకో దగ్గరకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు నరహరశెట్టి నరసింహారావును అడ్డుకుంటున్న పోలీసులు

'ఉక్కు' పోరాటం

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ, ట్రేడ్ యూనియన్ల రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లాలో బుధవారం ఆందోళనలు, రాస్తారోకోలు నిర్వహించారు. ఆందోళనలకు ముందుగానే పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం రాత్రి, బుధవారం తెల్లవారుజామున నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారు. విజయవాడలోని పశువుల ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం, సిపిఐ రాష్ట్ర నేతలతో పాటు స్థానిక నేతలను బలవంతంగా అరెస్టు చేసి భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ముందుగా ఎంజీ రోడ్డు నుంచి వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇందిరాగాంధీ స్టేడియం వద్ద వామపక్ష, కార్మిక, రైతు సంఘాల నేతలను అడ్డుకున్న పోలీసులు వారిని అరెస్టు చేశారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన నేతలు ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం, తిరువూరు, విస్సన్నపేట, గంపలగూడెం, వత్సవాయి, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, కంచికచర్ల తదితర మండలాల్లో రాస్తారోకోలు నిర్వహించారు. అక్రమ అరెస్టులపై నిరసనలు తెలిపారు.

విజయవాడలో అరెస్టుల పర్వం

ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద నిరసన

తిరువూరులో...

విస్సన్నపేటలో...

గంపలగూడెంలో రాస్తారోకో

నందిగామ గాంధీ సెంటర్లో ఆందోళన

షేర్‌మహ్మద్‌పేటలో నిరసన

గొల్లపూడిలో టిడిపి నిరసన